క్లుప్తంగా

రేపు ఆటోల వేలం

మందస: మందస పోలీసు స్టేషన్‌లో ఈ నెల 25న రెండు ఆటోలు వేలం వేయనున్నట్లు ఎస్ఐ సీహెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సారాతో పట్టుబడిన ఈ రెండు ఆటోలను ఎస్ఈబీ సీఐ ఆధ్వర్యంలో వేలం వేస్తామని, ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

పెళ్లి వద్దు.. చదువు ముద్దు


అవగాహన కల్పిస్తున్న ఎంఎస్‌కే షేక్‌మదర్బీ

ఇచ్ఛాపురం రూరల్: విద్యార్థినులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులుగా మారిన తర్వాత పెళ్లి చేసుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మహిళా సంరక్షక కార్యదర్శి షేక్ మదర్బీ అన్నారు. బాల్య వివాహాలు నిర్మూలన అవగాహన సదస్సు గురువారం బూర్జపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. హెచ్ఎం రేఖ, ఉపాధ్యాయులు కొప్పల ధనలక్ష్మీ, విద్యార్థులుపాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికి సాయం


సాయం అందజేస్తున్న దాతలు

టెక్కలి: పట్టణానికి చెందిన నాగరాజు అనే తోపుడుబండి కార్మికుడి వైద్యానికి అభయం యువజన సేవా సంఘం గురువారం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. నాగరాజు ఇటీవల అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న అభయం యువజన సేవా సంఘం సభ్యులు తమ వంతు సాయం అందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాస్, ఎన్.సింహాచలం, పి.రమేష్, ఎ.వీరభద్రం, యు.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సంతతోటలో వైద్య శిబిరం

మందస: మండలంలోని సంతతోటలో ఈ నెల 24న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీబసవేశ్వర ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతుందన్నారు. జెమ్స్ వైద్య నిపుణులు హాజరై అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోటరీ సేవలు అభినందనీయం


భూమిపూజ నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్‌పర్స న్ పిరియా విజయ అన్నారు. సోంపేట రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం సమీపంలో నిర్మించనున్న సులభ్ కాంప్లెక్స్ పనులకు ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి చైర్‌పర్సన్ గురువారం భూమి పూజ నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సర్పంచ్ నగిరి ప్రభావతి, వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, పొడుగు కామేష్, మల్లా వెంకటరమణ, కొంచాడ నెహ్రూ, సంగారు గోవిందు, రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీను, పి.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వాసుదేవుడికి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న సీదిరి శ్రీదేవి

మందస: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి మందస పట్టణంలోని వాసుదేవస్వామిని గురువారం దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మందస రాజావారి కోటను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, గిన్ని తిరుపతిరెడ్డి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, కొండల ఢిల్లేశ్వరరావు, గున్న రమణ, తమిరియా శోభన్‌బాబు, సుగ్గు కోటి పాల్గొన్నారు.

రామారావుకు సత్కారం

కంచిలి: అయ్యప్ప దీక్షను 18 సార్లు పూర్తిచేసిన భక్తుడు సాలిన రామారావు(బాలాస్వామి)ని ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతులమీదుగా గురువారం సన్మానించారు. సాలినపుట్టుగలో 108 కన్నె స్వాములతో గురువారం అంబులం పూజ నిర్వహించారు. 8 అయ్యప్ప సన్నిధానాల భక్తులను ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రకాశ్, వజ్జ మృత్యుంజయరావు, జిల్లా గొర్రెలు మేకలు సంఘం అధ్యక్షుడు రాపాక చిన్నారావు, వామనమూర్తి, యాదవరావు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

పవిత్ర కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గురువారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించారు. పలుచోట్ల అభిషేకాలు, హోమాలు, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మరోవైపు సత్యసాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిభక్తులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


టెక్కలి: సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న సమన్వయకర్త దువ్వాడ వాణి


టెక్కలి: భవానీనగర్‌లో మరకత శివ దుర్గా ఆలయ ప్రాంగణంలో సామూహిక రుద్రహోమం పూజల్లో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి కృపారాణి


సోంపేట: లక్కవరంలో పూజల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ దాస్


ఇచ్ఛాపురం: ఏకాదశి పూజలందుకుంటున్న జగన్నాథస్వామి


టెక్కలి: అమ్మవారి వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు


కవిటి: బెజ్జిపుట్టుగలో సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు చేస్తున్న భక్తులు


నందిగాం: సుబ్బమ్మపేటలో లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు


ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు సత్యసాయి ఆలయం వద్ద వేడుకల్లో భక్తులు


టెక్కలిలో తిరువీధి నిర్వహిస్తున్న సేవా సమితి సభ్యులు


వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లిలో సాయి సంకీర్తన చేస్తున్న భక్తులు


ఇచ్ఛాపురం రూరల్: బొడ్డఖాళీ వెంకటేశ్వరుని ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు


కంచిలి: జగన్నాథస్వామి ఆలయంలో తులసికోటను పూజిస్తున్న భక్తులు


టెక్కలి: అమ్మవారి వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు


మందస: పితాతొళిలో ఏకహోమం పూజల్లో పాల్గొన్న మంత్రి సతీమణి సీదిరి శ్రీదేవి, నాయకులు

రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

సంతబొమ్మాళి:

అన్ని వర్గాల వారు మెచ్చుకొనే సుపరిపాలన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతోందని వైఎస్సార్‌సీపీ నియోజవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గోవిందపురం సచివాలయ పరిధిలోని కోటబొమ్మాళి ఆర్ఎస్, పంగజగ్గపేట, ఎరకన్నపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం గురువారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, సర్పంచ్ ఆర్.రామిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు దువ్వాడ హైందవి, సంపతిరావు రాఘవరావు, ఎం.అప్పారావు, పల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటిస్తాం..

నందిగాం: తీవ్ర వర్షాభావంతో పంటలు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు నందిగాంను కరువు మండలంగా ప్రకటిస్తామని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి భరోసా ఇచ్చారు. గురువారం కల్లాడ, కందులగూడేం, మదనాపురం, భర్తుపురం తదితర గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. రైతుల సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏఓ శ్రీకాంత్ వర్మ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నందిగాం శ్యామసుందరరావు, మడలపాల తిరుపతిరావు, సైలాడ లావన్న, బార్నన బాబూరావు, వజ్జ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కబ్జాపై గ్రామస్తుల ఫిర్యాదు

సంతబొమ్మాళి: నౌపడ స్టేట్ బ్యాంక్ వెనుక అక్రమంగా వేసిన లేఅవుట్‌కు ఆనుకొని ఉన్న చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని స్థానిక రైతులు గురువారం దువ్వాడ వాణికి ఫిర్యాదు చేశారు. సాగునీటికి ఇబ్బందులు ఉన్నందున స్థలంలో ఆక్రమణలు తొలగించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కంచిలి: కంచిలి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్.గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కంచిలి, అంపురం, జాడుపూడి, కత్తివరం, శ్రీరాంపురం, మకరాంపురం పంచాయతీల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఘనంగా మంత్రి వివాహ వార్షికోత్సవం


కేక్ కట్ చేస్తున్న మంత్రి, కుటుంబసభ్యులు

కాశీబుగ్గ: రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతుల వివాహ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

యాదవుల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ కృషి


ఎమ్మెల్సీ నర్తు రామారావును సన్మానిస్తున్న గ్రామస్తులు

కంచిలి: రాష్ట్రంలో యాదవ సామాజిక వర్గం అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మకరాంపురం పంచాయతీ సాలినపుట్టుగలో ఎమ్మెల్సీ నర్తు రామారావు చామంతి దంపతులను గురువారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సామాజికి వర్గానికి చెందిన తనకు పెద్దల సభలో స్థానం కల్పించి ప్రభుత్వం గౌరవం ఇచ్చిందన్నారు. సమావేశంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కంచిలి, కవిటి మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, కడియాల ప్రకాశరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, ఏఎంసీ అధ్యక్షుడు బదకల మోహనరావు, గొర్రెలు, మేకలు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపాక చిన్నారావు, పార్టీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సాలిన లక్ష్మణమూర్తి, రాష్ట్ర యాదవ సంఘ కార్యదర్శులు కొర్రాయి వాసుదేవ్, దట్టి అజయ్‌లు, స్థానిక ఎలుసూరి అప్పారావు, సాలిన భాస్కరరావు, సాలిన తమ్మయ్య, సాలిన రామ్మూర్తి పాల్గొన్నారు.

స్నేహలతలకు ఘన నివాళులు


గౌరమ్మ పాటను ఆలపిస్తున్న కళాకారులు

పలాస: తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వారసురాలు, ప్రసిద్ధ జానపద గాయకురాలు స్నేహలత మురళికి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పలాస మండలం రంగోయి గ్రామానికి చెందిన గిడుగు రామ్మూర్తి తెలుగు భాషా, జానపద కళాపీఠం ఆధ్వర్యంలో స్నేహలత సంతాప సభ నిర్వహించారు. కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు, జానపద కళల పరిశోధకుడు బద్రి కూర్మారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కళాకారులు గొర్లె కామరాజు, డాక్టరు కుమార్‌నాయక్, సాలిన జోగారావు, అందాల కోటేశ్వరరావు, మామిడి కోదండరావు, కిక్కర ఢిల్లీరావు, నిశితాసి,దున్న శకుంతలమ్మ, బైనపల్లి కాంతమ్మ, రాపాక సోమేశ్వరరావు, పి. గణేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందపురం విద్యార్థులు

వజ్రపుకొత్తూరు రూరల్: పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 25 నుంచి 27 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం హరిబాబు తెలిపారు. అండర్–17 విభాగంలో హేమర్ త్రో పోటీల్లో దట్టి రేష్మ, కీలు ధనరాజు, 1500 మీటర్ల పరుగులో దట్టి కార్తీక్, 400 మీటర్లు పరుగులో మునుకోటి గిరిలు సత్తా చాటారు. వీరిని గురువారం ఉపాధ్యాయులు అభినందించారు.

• సంక్షేమ రథసారధి సీఎం జగన్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో పార్టీ జెండా ఎగురవేశారు. సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. – సాక్షి నెట్‌వర్క్


నందిగాం: బెజ్జిపల్లిలో పార్టీ జెండా ఎగురవేస్తున్న టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి


జెండా ఎగురవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


పలాస: బంటుకొత్తూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నాయకులు, అధికారులు


ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురంలో దివ్యాంగుడికి బ్రోచర్ అందిస్తున్న జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ


కవిటి: కొజ్జిరియాలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో కన్వీనర్ కడియాల ప్రకాష్, యుగంధర్


మందస: బెల్లుపటియాలో పథకాల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య, నాయకులు


కంచిలి: పోలేరు సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


సంతబొమ్మాళి: నౌపడ-1లో సమస్యలు తెలుసుకుంటున్న సమన్వయకర్త దువ్వాడ వాణి


వజ్రపుకొత్తూరు రూరల్: బాతుపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు, అధికారులు


సోంపేట: ఇస్కలపాలెంలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


కోటబొమ్మాళి: యలమంచిలిలో బోర్డును ఆవిష్కరిస్తున్న కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర రాజు, ఈఓపీఆర్డీ బి.రామారావు


టెక్కలి: పోలవరంలో జెండా ఎగురవేస్తున్న మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్


ఇచ్ఛాపురం: పురుషోత్తపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


కాశీబుగ్గ: చినబడంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, నాయకులు

సేవలే గుర్తింపునిస్తాయి

కంచిలి: సమాజం కోసం మంచి పనులు చేసినప్పుడే చిరస్థాయి గుర్తింపు వస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మఠం సరియాపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మాజీ సర్పంచ్, దివంగత భాస్కర్ నాయక్ విగ్రహాన్ని గురువారం ఆమె ఆవిష్కరించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

వజ్రపుకొత్తూరు రూరల్: చిన్నబత్సలవానిపేటకు చెందిన రెండు నెలల చిన్నారి వేదశ్రీ పుట్టుకతో బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో యువతరం సేవా సమితి సభ్యులు గురువారం రూ. 20 వేలు సాయాన్ని అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు చింత మురళి, కార్యదర్శి జి.అశోక్, దున్న పెంటారావు, సైని లక్ష్మణ్, రమేష్, సునీల్, బత్తిని గణేష్, కర్ని ఢిల్లీ, దున్న ప్రసాద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియెట్ విద్య బలోపేతానికి కృషి

కంచిలి: ఇంటర్మీడియెట్ విద్య బలోపేతానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు కృషి చేస్తున్నట్లు డీవీఈఓ కోట ప్రకాశరావు తెలిపారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం సందర్శించి నాడు–నేడు ఫేజ్–2 ద్వారా మంజూరైన పనులను పరిశీలించారు. అనంతరం ఎంసెట్ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ పైల రజని, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసోసియేషన్‌కు గుర్తింపుపై హర్షం

కాశీబుగ్గ: ఏపీ పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కి గుర్తింపుపై ప్రజా రవాణా ఉద్యోగులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పలాసలో ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలాస డిపో అధ్యక్ష కార్యదర్శులు తులసీదాస్, పార్వతీశంరావు, ఎల్ఎల్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కుమారి ఆధ్వర్యంలో గురువారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. పలాస ఆర్డీఓ భరత్‌నాయక్ హాజరై ఓటు హక్కు ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.